క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



యజ్ఞోపవీతధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి,భూదేవిలను కల్యాణ మండపం లోని వేదికపై అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రంలో మజ్జిగ అందజేస్తున్న వర్తకులు

పరవాడ: స్థానిక సింహాద్రి కూడలిలో పైడి మాంబ వెల్డింగ్ షాపు వద్ద వర్తకుల ఆధ్వర్యం లో బుధవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం నిర్వహణకు నాయుడు, బొద్దపు అయ్యబాబు, ఆదారి జానీ, రాంబాబు, కనకారావు, రమేష్, రవి ఆర్థిక సహాయం అందించారు.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణకు డిమాండ్

పరవాడ: ఫార్మాసిటీలో గత ఆదివారం జరిగిన వేర్వేరు ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి జాయింట్ కలె క్టర్ జాహ్నవికి వినతి పత్రం అందజేశారు. ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన కార్మికులు పూర్తిగా కోలు కొనే వరకు వేతనం, నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సందడిగా గ్రాడ్యుయేషన్ డే



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, పాఠశాల ప్రతినిధులు

పెందుర్తి: సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే బుధవారం సందడిగా జరిగింది. సాంస్కృతిక కార్యక్ర మాల్లో భాగంగా పిల్లలు వెస్ట్రన్, శాస్త్రీయ నృ త్యాలతో అలరించారు. ప్రముఖ వైద్యురాలు డా. పి.కల్యాణి చేతుల మీదుగా విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో జోనల్ ఇన్‌చార్జి వెంకటేశ్, జీఎం రమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దూరవిద్య విద్యార్థులకు పరీక్షల విధానంపై అవగాహన



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో ఇటీవల ప్రవేశాల పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం బుధవారం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. యూజీసీ సూచించిన విధం గా విద్యార్థులకు దూరవిద్యలో విద్యను అం దించే విధానం, అకడమిక్ క్యాలెండర్, బోధన, అభ్యసనం, పరీక్షల విధానం తది తర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యక్ష విద్యకు సమానంగా దూరవిద్య కేం ద్రంలో బోధన ఉంటుందని విద్యార్థులకు దూరవిద్య కేంద్రం సంచాలకుడు ఆచార్య కె.విశ్వేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్, సహాయ సంచాలకుడు ఆచార్య చంద్రశేఖర్, దూరవిద్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రికి రాచబాట

- రూ.1.50 కోట్లతో రహదారుల నిర్మాణం
- సుందరంగా తొలి ఘాట్ రోడ్డు రహదారి
- ప్రారంభానికి సిద్ధమైన రెండో ఘాట్ రోడ్డు



వెంకటాద్రి తొలి ఘాట్ రోడ్డు వద్ద సుందరంగా రహదారి



వెంకటాద్రిపై సిద్ధమైన రెండో ఘాట్ రోడ్డు

పెందుర్తి: ఉత్తరాంధ్ర తిరుమలగా పేరు గాంచిన పెందుర్తి వెంకటాద్రికి రాచబాట ఏర్పాటయింది. నిత్యం రద్దీగా ఉండే వెంకటాద్రిపైకి చేరుకోవడానికి రోడ్లు సుర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. దేవదాయ ధర్మదాయశాఖ, జీవీఎంసీ నుంచి భారీ నిధులు విడుదల కావడంతో కొండపై రోడ్ల నిర్మాణం పూర్తయింది. రూ.1.50 కోట్ల నిధులతో తొలి ఘాట్ రోడ్డుతో పాటు రెండో ఘాట్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. గతంలో గోతుల



వెంకటాద్రిపై ఆలయం

మయంగా ఉన్న వెంకటాద్రి రహదారి ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబు కావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఇక్కట్లే

పెందుర్తి వెంకటాద్రిపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయం జిల్లాలో ప్రఖ్యాతి గాంచింది. రోజురో జుకూ ఇక్కడకు భక్తుల తాకిడి విపరీతంగా పెరుగు తోంది. అయితే అందుకు తగ్గట్లుగా గతంలో వెంక టాద్రిపై రహదారుల నిర్మాణం జరగలేదు. కొండ పైకి రాకపోకలకు ఒకే మార్గం ఉండడం..అది కూడా గోతుల మయం, ఇరుకు ఉండడంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యేవారు. ముఖ్యంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగినప్పుడు భక్తులు రాకపోకలకు నరకం చూసేవారు.

అంతా సుందరమయం

వెంకటాద్రి ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజా చార్యులు, అధికారులు ఇక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే ప్రధాన ఘాట్ రోడ్డుతో పాటు రెండో ఘాట్ నిర్మాణానికి రంగం సిద్ధం చేసింది. రూ.1.50 కోట్ల నిధులు మం జూరు చేసింది. ఆయా నిధులతో ప్రధాన ఘాట్ రోడ్డు, రెండో ఘాట్ రహదారులను అధికారులు నిర్మించారు. ఆ రహదారులు విశాలంగా సుందరం గా మారడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. ప్రత్యేక రోజుల్లో కొండపైకి భక్తులకు ఉచిత రవాణా కూడా ఏర్పాటు చేశారు. దీంతో ఈ క్షేత్రా నికి భక్తుల తాకిడి మరింత పెరిగింది.



వెంకటాద్రిపై ముస్తాబైన రహదారి

అడవివరంలో గంటా చేసిన అభివృద్ధి శూన్యం

- విజినిగిరిపాలేన్ని దత్తత తీసుకుంటానని మోసం చేశారు
- అడవివరాన్ని అభివృద్ధి చేసింది ముత్తంశెట్టే
- 98వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు

సింహాచలం: భీమిలి ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన గంటా శ్రీనివాసరావు 98వవార్డులోచేసిన అభివృద్ధి శూన్యం అని వైఎస్సార్‌సీపీ 98వవార్డు నాయకులు దుయ్యబట్టారు. అడవివరంలోని ఒక ప్రైవేటు కల్యాణమండపంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు మాట్లాడుతూ అడవివరం లోని విజినిగిరిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకుం టానని ప్రజల సమక్షంలో బహిరంగంగా ప్రకటించి అభివృద్ధిని విస్మరించారన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదేళ్లపాటు ప్రజలకు కనిపించని గంటా మళ్లీ ఏం ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నిం చారు. మరో పక్క తెలుగుదేశంలో ఉన్న నాయకు లకే మళ్లీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి వచ్చారని ప్రచారం చేసుకుంటున్న వైనం గంటా శ్రీనివాసరా వుదే అన్నారు.

ముత్తంశెట్టి హయాంలోనే అభివృద్ధి



మాట్లాడుతున్న 98వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, నాయకులు

భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు అడవివరం లో చేశారన్నారు. రైతులకు అండగా నిలిచారని చెప్పారు. సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులకు అధికారి కంగా అనుమతులు తీసుకొచ్చిన వ్యక్తి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అడవివరంను అభివృద్ధి చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకే 2024 ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ప్రజ లతో పాటు టీడీపీని, క్యాడర్‌ను పట్టించుకోని వ్యక్తి గంటా అని గుర్తించుకోవాలన్నారు. సమావేశంలో 98వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానర సింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్య క్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తి బాబు, లంక సత్తిబాబు, తెడ్లపు మహేష్, బోర కృష్ణా రెడ్డి, ఆర్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

600 మంది బైండోవర్

సీఐ పిన్నింటి రమణ



సీఐ పిన్నింటి రమణ

సబ్బవరం: త్వరలో జర గనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజ కీయ పార్టీలకు చెందిన సుమారు 600 మందిని బైండోవర్ చేసినట్లు సీఐ పిన్నింటి రమణ తెలి పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు సమీ పించే కొద్దీ అవసరాన్ని బట్టి మరింత మందిని బైం డోవర్ చేసే అవకాశం ఉందన్నారు.

నిరంతరం నిఘా

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుం చి నిరంతరం నిఘా పెట్టామన్నారు. మండలం లోని అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదా రిపై మర్రిపాలెం టోల్ గేట్ వద్ద పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గుల్లేపల్లిలో అదనంగా మరో చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ రెండు చెక్ పోస్టుల్లో నిరం తరం తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజ కీయ పార్టీలు కూడా ఎన్నికల నిబంధనలు పాటిం చాలని ఆయన సూచించారు. మండలంలోని సుమారు 58 వేల ఓటర్లు ఉండగా వారికోసం 68 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. వీటిని మండలం లోని 43 పోలింగ్ లొకేషన్లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉండడం తో రాజకీయ పార్టీలు, వారి అభిమానులు నిబంధ నలు అతిక్రమించినా,ప్రలోభాలకు పాల్పడినట్లు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సీఐ రమణ కోరారు.

వ్యక్తి గృహ నిర్బంధంపై పోలీసులకు ఫిర్యాదు

పెందుర్తి: రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో వివాదం కారణంగా ఓ వ్యక్తిని గృహ నిర్బంధం చేసినట్లు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాలివి.. వేపగుంట సమీపంలోని అప్పన్న పాలెం లక్ష్మీనారాయణమూర్తి అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. నగరానికి చెందిన ఈటీవోఆర్ సంస్థకు చెందిన బి.నాగేశ్వరరావు అనే వ్యక్తి అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలో 50 ఎకరాలు భూమి కొనుగోలు చేసేందుకు లక్ష్మీనా రాయణమూర్తితో ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో లక్ష్మీనారాయణమూర్తికి రూ.42 లక్షలు నాగేశ్వరరావు చెల్లించాడు. అయితే కొద్దిరోజులకు కొనుగోలు చేసేందుకు సిద్ధమైన భూమి విషయం లో స్థానికంగా వివాదాలు ఉన్నట్లు నాగేశ్వరరావు గుర్తించాడు. తన డబ్బులు తనకు ఇవ్వమని లక్ష్మీ నారాయణమూర్తిపై నాగేశ్వరరావు ఒత్తిడి తెచ్చాడు. ఎంతకీ నగదు ఇవ్వకపోవడంతో ఈ నెల 1న లక్ష్మీ నారాయణమూర్తిని బలవంతంగా నగరంలోని తన కార్యాలయానికి నాగేశ్వరరావు తీసుకువెళ్లి ఖాళీ పత్రాల మీద సంతకాలు చేయించుకున్నాడు. అనం తరం అప్పన్నపాలెంలోని లక్ష్మీనారాయణమూర్తి ఇంటికి తీసుకువచ్చి తన మనుషులతో గృహ నిర్బంధం చేశాడు. లక్ష్మీనారాయణమూర్తి ఇంటి వద్ద ఇద్దరు మనుషులను కాపలా పెట్టాడు. పది రోజులుగా గృహ నిర్బంధంలో ఉన్న లక్ష్మీనారా యణమూర్తి తప్పించుకుని పెందుర్తి పోలీసులను ఆశ్రయించాడు. సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడి మృతి

ఆరిలోవ: బీఆర్‌టీఎస్ రోడ్డులో జరిగిన ప్రమాదం లో తీవ్ర గాయాలపాలైన ఓ బాలుడు కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 9న చినముషిడివాడ నుంచి దార గణేష్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి తన బంధు వుకు చెందిన సొంత ఆటోలో ఆర్‌కే బీచ్‌కు బీఆర్ టీఎస్ రోడ్డులో వెళ్తున్నారు. చినగదిలి ప్రాంతం క్యూ1 ఆస్పత్రి ఎదురుగా ఆటో అదుపు తప్పి పక్కకు పడిపోయింది. ఈ ఘటనలో గణేష్ పెద్ద కుమారుడు సుశాంత్(4) రోడ్డు మీదకు తుల్లి పోయాడు. దీంతో సుశాంత్ తలకు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే బాలుడిని హెల్త్ సిటీలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ డబ్బుల ఖర్చు తట్టుకోలేక మంగళవారం కేజీహెచ్‌లో చేర్పిం చారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సుశాంత్ మృతి చెందాడు. దీంతో బాలుడి తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గంగవరం పోర్టు వద్ద కార్మికుల ఆందోళన



గంగవరం పోర్టు వద్ద బైఠాయించిన కార్మికులు

పెదగంట్యాడ: తమ డిమాండ్ల సాధన కోసం గంగ వరం పోర్టు కార్మికులు బుధవారం ఆందోళనకు దిగారు. యాజమాన్య ప్రతినిధుల తీరును నిరసిస్తూ ధర్నా చేశారు. పోర్టు ఎదుట బైఠాయించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టులో పని చేస్తున్న ముగ్గురు కార్మికులు ఇటీవల మృతి చెందారని చెప్పారు. అయితే మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదన్నారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికులు మృత్యువాత పడితే వెంటనే రూ.25లక్షలు ఇవ్వాల ని, లేనిపక్షంలో నష్టపరిహారం కింద రూ.50లక్షలు ఇచ్చి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గాయపడితే కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స అందించాలన్నారు. లేనిపక్షంలో గంగవరం పోర్టును తరలించాలని, మా సముద్రాన్ని మాకు అప్పగిం చాలన్నారు. ఈ ఆందోళనపై సమాచారం అం దుకున్న న్యూపోర్టు పోలీసులకు అక్కడికి చేరుకుని, కార్మికులతో చర్చించారు.

నేటి నుంచి ఉచిత హెల్త్ చెకప్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ అంబేడ్కర్ కళాక్షేత్రం (సీడబ్ల్యూసి-1)లో గురువారం నుంచి ఉచిత హెల్త్ చెకప్ నిర్వహించనున్నట్లు కళాక్షేత్రం కార్యదర్శి డొక్కా నర్సింగరావు తెలిపారు. మల్టీ డిసిప్లినరీ కార్డియాక్ కేర్ క్లినిక్ అండ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈ హెల్త్ చెకప్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ కళాక్షేత్రాలకు ఆన్‌లైన్ అలాట్‌మెంట్

- ఆగస్టు నుంచి అమలు
- యాజమాన్యం ఉత్తర్వులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షి ప్‌లోని ఆంధ్ర కేసరి, అంబేడ్కర్ కళాక్షేత్రాల ఆన్‌లైన్ అలాంట్‌మెం ట్‌కు యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టీల్‌ప్లాంట్ గురజాడ కళాక్షేత్రం మొదటి నుంచి ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా ఎలాట్ మెంట్ జరుగుతూ ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉంటోంది. అయితే అదే యాజమాన్యం ఆధ్వర్యం లో నిర్వహించాల్సిన అంబేడ్కర్, ఆంధ్రకేసరి కళా క్షేత్రాలు కార్మిక సంఘాల ఒత్తిడి మేరకు ఆయా గుర్తింపు సంఘాలకు చెందిన పాలకవర్గాల కమిటీల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. దీంతో కళాక్షే త్రాలు ఆయా కమిటీలు, కార్మిక సంఘాలకు కాసుల పంటగా మారింది. ఆ కమిటీల కార్యదర్శుల పోస్టులకు లక్షల రూపాయలు వేలం పాట జరిగేదన్న ఆరో పణలు వినిపించాయి. ఆ కాసుల గొడవే ఇటీవల ఆంధ్రకేసరి కళాక్షేత్రం నుంచి పోలీస్ స్టేషన్‌కు చేరిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పరిస్థితులను ఎన్నో ఏళ్లుగా చూస్తున్న యాజమాన్యం ప్రతిని ధులు ఎట్టకేలకు ఈ కళాక్షేత్రాలకు ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ఆగస్టు నుంచి గురజాడ కళాక్షేత్రంలా ఆన్ లైన్ ఎలాట్‌మెంట్‌ను అమలు చేయనున్నారు.

'ఉద్యమాలతో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం'

కూర్మన్నపాలెం: ఉక్కు కార్మికులు తమ జీవితాల కోసం, దేశ సంపదను కాపా డడం కోసం చేస్తున్న పోరాటానికి కేంద్రప్రభుత్వం తలవంచక తప్పదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఉద్యమాలతో ప్రైవేటీకరణను అడ్డుకుని తీరతామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మ న్నపాలెం కూడలిలో ప్లాంట్ ఆర్చి వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1154వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో సంస్థకు చెందిన ఎస్ఎంఎస్-2 విభాగ కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదా లు చేశారు. నాయకులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కానివ్వబోమన్నారు.

స్టీల్‌ప్లాంట్ నూతన డైరెక్టర్‌కు అభినందనలు



డైరెక్టర్ గణేష్‌కు బొకే అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) సిహెచ్.ఎస్.ఆర్.వి. గోపాలకృష్ణ గణేష్‌ను స్టీల్ వైఎస్సార్‌టీయూసీ నాయకులు అభినందించారు. నూతన డైరెక్ట ర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నాయకులు బుధవారం ఆయనను ఉక్కు పరిపాలన భవనంలో కలిసి, సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, దాలినాయుడు, జి.అప్పలరాజు, పిట్టా రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కాళ్ల అప్పారావు, ఎస్.టి.అప్పారావు, చంద్రశేఖర్, పి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'మేమంతా సిద్ధం'

- పరవాడ ముత్యాలమ్మపాలెం తీరం వేదికగా ప్రజల్లోకి అదీప్‌రాజ్
- సాయంత్రం 4 గంటలకు తొలి ఎన్నికల ప్రచార సభ



పెందుర్తి: సార్వత్రిక ఎన్నికల సమరానికి గురు వారం వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శంఖారావాన్ని పూరించ నున్నారు. పరవాడలోని ముత్యాలమ్మపాలెం తీరం వేదికగా మేమంతా సిద్ధం పేరుతో ఎన్నికల ప్రచా రాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. సాయం త్రం 4 గంటలకు నిర్వహించనున్న తొలి ప్రచార సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి నాయ కులు, కార్యకర్తలు తరలిరానున్నారు.

ఉత్సాహంగా క్యాడర్

సార్వత్రిక ఎన్నికల వేళ వైఎస్సార్‌సీపీ కేడర్‌లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. స్థానికుడు, అందరి వాడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పార్టీ అభ్యర్థిగా మరోసారి బరి లోకి దిగడంతో పార్టీలో జోష్ కనిపిస్తుంది. ఐదేళ్లగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రజలకు అందించిన సం క్షేమ ఫలాలు, అభివృద్ధితో పాటు ఎమ్మెల్యేగా అదీ ప్‌రాజ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉం టూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కోవిడ్ వంటి కష్టకాలంలో దాదాపు రెండేళ్ల పాటు ప్రజ లకు ఏ అవసరం వచ్చినా అదీప్‌రాజ్ ఆదుకు న్నారు. తర్వాత గడప గడపకూ ప్రభుత్వం కార్య క్రమం ద్వారా అదీప్‌రాజ్ ప్రజలకు మరింత చేరువ య్యారు. ఈ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ అందిం చిన ప్రజా సంక్షేమ పాలనతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఎన్నికల బరిలోకి గెలుపు ధీమాతో అడుగు పెట్ట నున్నారు.

మేమంతా మీ వెంటే..



ఉప్పర కాలనీ వాసులతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ఆంజనేయులునగర్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు ఉప్పర కాలనీవాసుల మద్దతు

పెందుర్తి: జీవీఎంసీ 96వ వార్డు సాగర కాలనీ (ఉప్పర కాలనీ) వాసులతో బుధవారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో మేమంతా మీ వెంటే ఉంటామని ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు కాలనీ వాసులంతా మద్దతు ప్రకటించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనా యుడుకు మద్దతుగా నిలవాలని అదీప్‌రాజ్ విన్నవించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు శర గడం నరసింహమూర్తి, మాజీ అధ్యక్షుడు గొర్లె రామునాయుడు, నాయకులు లెక్కల రమేష్, అల్లం రమేష్, అప్పలస్వామి తదితరులు పాల్గొ న్నారు.

జీవీఎంసీ 97వ వార్డు ఆంజనేయులునగర్ వాసులతో బుధవారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీ ప్‌రాజ్ భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ నాయకులు మెంటి మహేష్, సన్ని, వర్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నారాయణి హోమం



నారాయణి అవతారంలో లలితాంబిక, హోమశాలలో నిర్వహిస్తున్న మహాలక్ష్మి సమేత నారాయణి హోమం

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురం లోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి ఆరాధన క్షేత్రం లో లలితాంబిక నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు శంఖు,చక్ర,గధా,పద్మధారియై నారాయణీ అవ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.అనంతరం హోమ శాలలో మహాలక్ష్మీ సమేత నారాయణి హోమం నిర్వహించారు.నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక క్రతువులు నిర్వహించనున్నట్లు గురుమాత అన్నపూర్ణమ్మ తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు మేలు

సింహాచలం: అన్ని వర్గాలకు మేలు జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు అన్నారు. 98వవార్డు పరిధి సింహాచల్‌నగర్(చాకిరేవుకొం డ)లో బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సం క్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివ రించారు. ప్రలోభాలకు లోనుకాకుండా వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యు రాలు సిరిపురపు ఆశాకుమారి, అడవివరం కోఆపరే టివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి స్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిరిపురపు కృష్ణ, లంక సత్తిబాబు, ఎస్. అప్పారావు, వర్మ తదితరులు పాల్గొన్నారు.



సింహాచల్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆదర్శప్రాయుడు పూలే

గోపాలపట్నం: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శప్రా యుడని ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ అన్నారు. పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఎన్ఎస్‌టీఎల్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమాన్ని డీఆర్‌డీవోడైరెక్టర్ జనరల్ వై. శ్రీనివా సరావు, ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్, ప్రొఫెసర్ బి, భరత లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పూలే జీవితం ఆదర్శనీయమని కొనియా డారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పెందుర్తిలోని వృద్ధాశ్ర మానికి రూ. 3000 అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి యేషన్ నాయకులు ఉర్బన్ కుమార్, అమర్జిత్, ఎన్ఎ స్‌టీఎల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్, వర్క్స్ కమిటీ నాయకులు సీహెచ్ చంద్రశేఖరరావు, జేఎస్ వర్మ, జి. నాగభూషణం, రోజాలిన్ మల్లిక్, ఓడీసీ సభ్యులు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ తదితరులు